
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 17, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి. పాటిల్



2 లో..

# ఎడ్ల బండ్ల ద్వారా యదేచ్ఛగా ఇసుక వ్యాపారం



- -ఇసుక అక్రమ రవాణా కి అడ్డు అదుపు లేదు.
- -కలక్షన్ల మత్తులో నైట్ డ్యూటీ బీట్ పోలీసులు..?
- -అధికారుల చర్యలు శూన్యం

చుంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- ఇసుక రీచ్ ద్వారా విక్రయాల్లో మరింత పారదర్శకతకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇసుక వాహనం విధానాన్ని అందుబా టులోకి తెచ్చింది. గృహ నిర్మాణాలతో పాటు వాణిజ్య అవసరాలకు ఇసుకను సరఫరా చేసేందుకు ఇసుక వాహనం పేరుతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం రూపకల్పన చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో కాకుండా నేరుగా ప్రభుత్వమే ఇసుక విక్రయ లావాదేవీలను పర్యవేక్షించనుంది.

2 లో..

## విధి నిర్వహణ తొలిరోజే మానవత్వాన్ని చాటుకున్న భద్రాద్రి కలెక్టర్ పాటిల్



2 లో..





## నేడు జరిగే ప్రజావాణి రద్దు



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– బక్రీద్ పండగ సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన తెలిపారు.

---

## జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2 లో..





## హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో "దార" దే విజయం

- ఒక్క ఓటు కూడా రాని పెండ్యాల
- 20 ఓట్ల తేడాతో గెలిచినా రమేష్

2 లో..





కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో దార రమేష్ విజయం సాధించారు.ఆదివారం పట్టణంలోని కూలిలైన్ లో గల మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష పదవికి ఈ ఏడాది ఏప్రిల్ 27న ఎన్నికలు జరగవలసి ఉండగా రాష్ట్రంలో జరిగిన సాధరణ ఎన్నికల కారణంగా వాయిదా వేయడం జరిగింది. తిరిగి సదరు ఈ ఎన్నికలను ఈ నెల 16న నిర్వహిస్తామని ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది.

# ఎడ్ల బండ్ల ద్వారా యాదేచ్ఛగా ఇసుక వ్యాపారం



ఇసుక రవాణాలో ఇబ్బందులు అధిగమించడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండడం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కొందరు ఎడ్లబండ్ల యజమానులు ఇష్టరీతిగా వాగులను కొల్లగొడుతూ వ్యాపారం చేసుకుంటున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెం, చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి ప్రాంతంలో, లక్ష్మీదేవి పల్లిలోని చాత కొండ, అశోక్ నగర్ ప్రాంతాల్లో ఇలాంటి వ్యవహారమే నిత్యం జరుగుతుంది అని ఆయా ప్రాంత స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అశోక్ నగర్ ప్రాంతంలో ఎడ్లబండ్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ శాఖ కిమ్మనకుండా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని తమ ప్రాంతాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా చుట్టూ సమీపంలోని వాగుల్లో నుంచి ఇసుక తోడేల్లు ఇబ్బడిముబ్బడిగా ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రాంత వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎడ్లబండ్ల వద్ద కొందరు నైట్ డ్యూటీ బీట్ పోలీసులు వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తూ ప్రతి బండి వద్ద ఎంతోకొంత డబ్బులు రాబడుతూ అరికట్టాల్సిన పోలీసులు వారికి లైసెన్స్ ఇచ్చి, నచ్చినట్టుగా ఇసుక రవాణా ఇష్టారీత్తిగా చేస్కోండి అన్న తీరు కన్పిస్తుందంటున్నారు పలువురు. వారి స్వలాభం కోసం వారి జేబులు నింపుకోవడం కోసం ఇలాంటి దిగజారుడు పనులు చూస్తుంటే ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఇలాంటి వారి వలన ప్రజలకు నిజాయితీగా పని చేసే పోలీసుల మీద కూడా నమ్మకం పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా రెవిన్యూ శాఖ అధికారులు కూడా ఇసుక అక్రమ రవాణా దారులపై ఉక్కుపాదం మోపకపోతే రానున్న రోజుల్లో సమీపంలోని వాగుల్లో భూగర్భజలాలు అడుగంటి ప్రజలకు తాగునీటి కష్టాలు ఎదురయ్యే పరిస్థితి నెలకొంటుదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ, పోలీసు శాఖలు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో "దార" దే విజయం




ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చారుగుండ్ల శ్రీనివాస్ 2వ దఫా ఎన్నికల షెడ్యూలు ను ప్రకటించిన నాటి నుండి అధ్యక్ష పదవికి పోటీ పడిన దారా రమేష్, పల్లపోతు వాసు ఇరువురు జిల్లాలోని 21 మండలాలకు సంభందించి జిల్లా కమిటీ సభ్యులను ఆకట్టుకునేందుకు విస్తృతంగా తమ తమ అనుచరులతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఒకరకంగా చెప్పాలంటే ఇరువురు అభ్యర్థులు నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు సాధారణ ఎన్నికల ప్రచారాలను మరిపింపచేశాయి. ఈ ఎన్నికల్లో 314మంది ఓటర్లు ను ఆకట్టుకునేందుకు ఎవరికి వారు పోటీ పడి ప్రచారం చేసారు. ఇది ఇలా ఉండగా ఈ నెల 16న జరిగిన పోలింగ్ సందర్భంగా ఇరువురు అభ్యర్థులు ఎవరికి వారు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకొని తనకే ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించిన తీరు కూడా సాధారణ ఎన్నికల పోలింగ్ స్టేషన్ ల వద్ద రాజకీయపార్టీ కార్యకర్తలు నిర్వహించిన ప్రచారాల మాదిరిగానే చేపట్టారు. ఐతే ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికల్లో 314 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సి ఉండగా 300 మంది మాత్రమే ఓట్లు వేయడం జరిగింది. ఇందులో దార రమేష్ కు 160 ఓట్లు రాగ పల్లపోతు వాసుకు 140 ఓట్లు వచ్చాయి. 3వ అభ్యర్థిగా బరిలో ఉన్న సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు పెండ్యాల విజయ భాస్కర్ కు ఒక్క ఓటు కూడా పోలు కాకపోవడం గమనార్హం. కాగా ఈ ఎన్నికల్లో 20 ఓట్ల మెజారిటీతో దార రమేష్ గెలిచినట్లు ఎన్నికల ధికారి ప్రకటించారు. సదరు అధికారికి జిల్లా కమిటీ అధ్యక్షులు చారుగుండ్ల, రాష్ట్ర మహాసభ కార్యదర్శి దోసపాటి వెంకటేశ్వర్రావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంఘం మాజీ అధ్యక్షులు అత్తులూరి ఉమామహేశ్వరావు లు తమ సహకారాన్ని అందించారు. అధ్యక్షుడిగా దార రమేష్ విజయం సాధించారని ప్రకటన వెలువడగానే అయన అనుచరులతో పాటు ఇతరులు సైతం శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేరింతలు కొడుతూ పూలమాలలు వేసి స్వీట్లు తినిపించారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




–మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్) – బక్రీద్ పండుగను జిల్లా ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు, దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా 07 చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మకూడదని తెలియజేశారు. ముందుగా ఎటువంటి సమాచారం తెలిసిన డయల్ –100కు ఫోన్ చేసి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని కోరారు. ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి. పాటిల్





కొత్తగూడెంకలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్గా జితేష్ వి.పాటిల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ గా ఉదయం 10 :15 నిమిషాలకు ఐడిఓసిలో తన ఛాంబర్లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్గా పదవీ బాధ్యతలను జితేష్ వి.పాటిల్ స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ గా పని చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరినీ సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణ తొలిరోజే మానవత్వాన్ని చాటుకున్న భద్రాద్రి కలెక్టర్ పాటిల్




బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే కలెక్టర్ జీతీష్ వి పాటిల్ మానవత్వాన్ని చాటుకున్నారు. బూర్గంపహాడ్ మండలం సారపాక క్రాస్ రోడ్డు వద్ద ఆటో,ద్విచక్ర వాహనం ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ, ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అటుగా వెళుతున్న నూతన కలెక్టర్ పాటిల్త న వాహనాన్ని ఆపి దగ్గరుండి క్షతగాత్రులను తన వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నూతన కలెక్టర్ గా విధులకు హాజరైన వెంటనే కలెక్టర్ మానవత దృక్పథాన్ని చాటుకున్నారని పలువురు ప్రశంసించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 17, జూన్ 2024

# భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్

**-ఏజెన్సీ గిరిజన పల్లెలు అభివృద్ధే లక్ష్యంగా ఐటీడీఏ పనిచేస్తుంది ..**
**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజన కుటుంబాలకుచేరాలి...**
**- విద్య వైద్యం వ్యవసాయం సాగు త్రాగు నీరు పై ప్రత్యేక దృష్టి ...**
**-ఐటిడిఏ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు..**
**-విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై వేటు తప్పదు**
**- ఐటిడి ప్రాజెక్ట్ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)-గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు పనిచేస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్ జైన్ ప్రభుత్వ బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళ్ల గా ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్గా నూతన బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్ ఆదివారం భద్రాచలం విచ్చేసి ఐటిడిఏ పిఓ ఛాంబర్లో ఐటీడీఏ పీవోగా ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ 2016 ఐఏఎస్ బ్యాచ్కి చెందిన తను సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశానని, అర్బన్ ప్లానింగ్లో మాస్టర్ డిగ్రీ పొందానని పూణే ముంబైలో ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పాటు పనిచేశానని తొలిసారి సంగారెడ్డి ట్రైని కలెక్టర్ ఉద్యోగంలో చేరానని, తర్వాత ఏడాది పాటు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్గా, 2021 సెప్టెంబర్ మూడవ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఉద్యోగ బాధ్యత లో భాగంగా విధులు నిర్వహించానని తెలిపారు.తన తండ్రి విశ్వనాథ పాటిల్ ఆర్మీలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగి, తల్లి రత్నమాల,భార్య పాటిల్ శారద గృహిణిలు అని, ఒక కుమారుడు రాఘవ ఉన్నాడని ఆయన తెలిపారు. భద్రాచలం ఇన్చార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకోవడానికి వచ్చిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ను ఆర్డీవో దామోదర్ రావు ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఏజెన్సీ ప్రాంతం గిరిజనగ్రామాలు,ఆదివాసి గిరిజనుల కుటుంబాలు అభివృద్దే లక్ష్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం సాగు, త్రాగు నీరు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులకు అందజేసి వారి అభివృద్దే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరు, సహకారం అందించాలని ఉద్యోగులు విధులను సమర్ధవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కొరకు ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని సూచించారు. ఏజన్సీగిరిజన పల్లెలు అభివృద్ధి చేయుటకు శక్తివంచన లేకుండ మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి పనిచేయాలని, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిటీ అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ఉండద్దని, సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఆర్డిఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటిడివో నర్సింగ్ రావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, టిఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటా

**-మైనార్టీల సమస్య పరిష్కారం**
**-మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వివిధ కారణాలతో అనారోగ్యానికి గురి అయిన పలువురిని పరామర్శించారు. పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని ఎర్రగుంట, శాంతినగర్, కే కాలనీ గ్రామాలలో పర్యటించి రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, సర్జరీ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం తనను సంప్రదిస్తే సహాయ సహకారాలు అందిస్తానన్నారు. శాంతినగర్ గ్రామంలో చేతిపంపు మరమ్మతులు చేపించకపోవడంతో ఆ చేతి బోరు భూముల్లోకి తుంగి పోవడంతో ఆ ప్రాంతం ప్రజలకు నీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత శాఖ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే బోరు మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని మహబూబ్నగర్, రాంనగర్, పాత బూరుగూడెం పరిధిలో ముస్లిం ప్రజలు కబరిస్తాన్ లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే వినతిపత్రం అందజేయగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు చేపించడంతో మైనార్టీ నాయకులు పెద్దలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారాయణ



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆళ్ళపల్లి యంపీఓ గా విధులు నిర్వహిస్తున్న బత్తిన శ్రీనివాస్ తల్లి బత్తిన సుగుణ దశదిన కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆదివారం పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనంప్రధానం అనే నానుడిని బత్తిన సుగుణ పాటించిందని తన మరణాంతరం తన అవయవాలు ఎవరికైన అవసరమైతే అవయవాలు దానం చేయమని కుటుంబ సభ్యులకు చెప్పడం, తన మరణాంతరం తన నేత్రాలను దానం చేయడం ద్వారా ఎప్పటికీ సుగుణ జీవించే ఉంటుందని నేటి యువతకు సుగుణ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ నాయకులు , గెజిటెడ్ నాయకులు, కాంగ్రెసు నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్ ఐటీసీ సీనియర్ యూనియన్ నాయకులు గోనె దారూగ బీఆర్ యస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, ఐటీసీ ఐఎన్టియుసి అధ్యక్షుడు గోనే రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఐటీసి యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు , బీఆర్ యస్ నాయకులు టీయన్టీయుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పాండవులకు పూజలు చేసిన సత్యనారాయణపురం వాసులు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఋతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి వారం రోజులు అవుతున్నప్పటికీ ఇల్లందులో వర్షాలు పడకపోవడంతో స్థానిక సత్యనారాయణపురం గ్రామస్తులు పాండవులకు పాలు పొంగించి దేవత విగ్రహాలను నీటితో శుభ్రపరిచారు. వర్షాలు సకాలంలో పడకపోతే అనాదిగా వస్తున్న ఈ ఆచారాలను సత్యనారాయణ పురం గ్రామస్తులు ఆచరిస్తుంటారు. ఇందులో భాగంగా ఆదివారం ఒకటవ వార్డు కౌన్సిలర్ వారా రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు నిర్వహించారు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకూ సేవలలో భాగంగా భద్రాచలం రామాలయంలో శ్రీరామ కోటి లేఖన వేదికను ముఖ్య అతిధి వొలేటి శ్రీనివాస గుప్త ప్రారంభించారు. అనంతరం స్థానిక శ్రీ సరస్వతి శిషు మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ కో ఆర్డినేటర్ బండారు నరసింహ రావు, ఆర్ సి విశ్వనాధ్ గుప్తా, జెడ్ సి రేపాక శ్రీనివాస్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, కార్యదర్శి అద్దంకి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)-బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ, త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ఇల్లందు నియోజకవర్గ ముస్లిం సోదరీ సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన త్యాగం రోజున విభేదాలు తొలగి వర్థిల్లాలని కోరారు. ఈబక్రీద్ పర్వదినం రోజున కరుణ, సోదర భావం సాత్యాగం పెంపొందిస్తుందని అన్నారు. ముస్లింల ఆరాధ్య దైవం అల్లా యొక్క ప్రేమ ఆశీర్వాదాలు అందరి పై ఉండి అందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలి అని కోరారు.



# సమస్యల పరిష్కారం కోసమే పార్టీ కార్యాలయాలు పనిచేస్తాయి

**- ప్రజలకు ఏ సమస్య ఉన్న పార్టీ కార్యాలయంలో తెలపండి**
**- ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను**
**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**







చంద్రుగొండ, సూర్య (మేజర్న్యూస్)– నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పార్టీ కార్యాలయాలు పనిచేస్తాయని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ముందుగా ప్రధాన సెంటర్లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరి పార్టీ కార్యాలయం వరకు చేరుకొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానంలో తనకు వెన్నుదన్నుగా ఉన్న మండలం ఏదైనా ఉంది అంటే అది కేవలం చంద్రుగొండ మాత్రమే అన్నారు. తను ఏ కార్యక్రమం ప్రారంభించిన చంద్రుగొండ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి అడుగు మండల ప్రజల సహకారంతో సఫలీకృతం అవుతుందన్న విశ్వాసం కలిగిందన్నారు. మండల ప్రజలు తన పై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ప్రతి కష్టంలో తోడుగా ఉంటానన్నారు. తనకు సమస్యలు తెలియజేయాలంటే చంద్రుగొండ మండల పార్టీ కార్యాలయంలో దరఖాస్తు సమర్పిస్తే ఆ సమస్య నేరుగా తన వద్దకు వస్తుందన్నారు. వచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. గత శాసనసభ, పార్లమెంటు, పట్టభద్రుల, ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శక్తి వంచన లేకుండా పనిచేసి మంచి విజయాన్ని ఇచ్చారని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా స్థానిక సంస్థల్లో కూడా అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నాయకులకు, కార్యకర్తలకు, ఏ చిన్న కష్టం వచ్చినా తాను ఎల్లవేళల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ పర్వదినం

**–ఐటీడీఏ ప్రాజెక్టు ఇంచార్జి కలెక్టర్ జితీస్ వి పాటిల్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ పర్వదినం అని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జితీష్ వి పాటిల్ అని అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ అని తెలిపారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని, ఈ పండుగతో వారి జీవితాల్లో వెలుగులు నింపాలని పిల్ల పాపలతో వారి కుటుంబాలు వర్ధిల్లాలని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో కలకాలం జీవించాలని ఆయన కోరారు.

## బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– డి.ఎస్.పి భాను, సిఐ సత్యనారాయణ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ముస్లింలు అత్యధిక భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవడానికి అన్న వర్గాల ప్రజలు సహకరించాలని డి.ఎస్.పి చంద్ర భాను సిఐ సత్యనారాయణ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సిఐలు మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్లో సమావేశాన్ని నిర్వహించారు. ముస్లిం సోదరులందరూ ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకొవాలని, ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ సభ్యులు కూడా పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముందు పార్టీ నాయకులు భారీ కేకును కట్ చేసి మెచ్చా నాగేశ్వరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో సిసి రోడ్ల సమస్య లేకుండా పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను త్వరితగతిన వేగంతో ఇచ్చిన ఘనత మెచ్చా నాగేశ్వరావుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, నాయకులు గుగులోత్ రమేష్, కేలోత్ శ్రీనివాస్ నాయక్, మల్లెం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, కల్లెం వెంకటేశ్వర్లు, జానకి రాములు, బానోత్ బాలు, అంచన రాము, వీరన్న, కొండ్రు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజీ బస్సులను సీజ్ చేయాలి

**–టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కాలం చెల్లిన బస్సులు నడుపుతున్నా ప్రైవేట్ స్కూల్, కాలేజీ యాజమాన్యం పై చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావర్త రమేష్ బాబు అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న క్రమంలో ప్రమాదాలు జరగకుండా అధికారుల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రైవేట్ పాఠశాల, కాలేజీ యాజమాన్యాలు, బస్సుల ఫిట్నెస్ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా ఫిట్నెస్ పరీక్షలు జరుగుతున్నప్పటికీ కొన్నిచోట్ల మాత్రం ఆ దిశగా అడుగులు పడటం లేదని గతంలో ఇలాంటి నిర్లక్ష్యల ద్వారానే అనేక ప్రమాదాలకు పిల్లలు గురయ్యారని, ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం బస్సుల విషయంలో నిర్లక్ష్యం వీడి బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఫిట్నెస్ లేని బస్సులపై విద్యార్థులను స్కూలు, కాలేజీలకు పంపడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిమితమైన విద్యార్థులనే మాత్రమే ఎక్కించాలని పరిమితి మించి విద్యార్థులను ఎక్కించడం ద్వారా కూడా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఇలాంటి బస్సులపై అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని కోరారు. లేని పక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మట్టేల రత్నాకర్, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ భగవాన్ కల్యాణ మహోత్సవ వేడుకలు

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని రామాంజనేయ కాలనీ ఆంజనేయ స్వమీ దేవాలయం వద్ద శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ కళ్యాణమహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మ భగవాన్ ఆకారం తో వధువు వారుణ్ణి అలంకరణ చేసి అరటి ఆకుల తోరణాలు తో అలంకరించి కల్యాణ ఘడియాల్ని తలపించేటట్లు పట్టు వస్త్ర లతో అమ్మ భగవాన్ లకు ధరించి, పులా మలలతో అలంకరించి , వేద మంత్రాలతో,డోప్పు సన్నాయి వయిద్యాలతో పెళ్లి పందిరి అంత శోభమనంగా అంగ రంగ వైభవంగా ముస్తాబు చేసారు. పసుపు కుంకుమ తో దిద్ది న పవిత్ర తాళి బొట్టు ని వధువు కి వేసి మంగళ వఈద్యల ల మధ్య కల్యాణాన్ని గన్మగా నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు ఇచ్చి బోజనాలను ఏర్పాటు చేశారు.



# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

**- కరెంటుపై గ్రామసభలు**
**-మాజీ విద్యుత్తు మంత్రి జగదీష్ రెడ్డి అసెంబ్లీలో కోరిన మేరకే న్యాయ విచారణ**
**-విచారణకు హాజరు కాకపోతే న్యాయవ్యవస్థ చూసుకుంటుంది**
**-కక్ష సాధింపు అంటే అవగాహన రాహిత్యమే**
**-ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలో మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సూర్య బ్యూరో/బోనకల్ (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మండల పరిధిలోని మోటమర్రి, పెద్దబీరవల్లి, తూటికుంట్ల గ్రామాల్లో 4.86 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్ర మార్క మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జమాబంధీ లేదు. కొద్దిమంది పెద్దలకు ప్రయోజనం చేకూర్చేందుకు ధరణి అనే పోర్టల్ ను తీసుకొచ్చారు. పార్ట్ - బి లో పెట్టినవి అపహరించేందుకు వేసులు బాటు కల్పించారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పాం, దానిపై కమిటీ కూడా వేసాం, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలను ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా, ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నాం.. వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరికి, ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదులు అన్ని ఆన్ లైన్ లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు 108 అంబులెన్స్ కు ఏ విధంగా అయితే ఫోన్ చేస్తారో, విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 ఫోన్ చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై మా ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టాం. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి నష్టం జరిగిందని కొందరు సభ్యులు తెలిపారు. సభలో పాల్గొన్న మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి లేచి విద్యుత్తు కొనుగోలు అంశంపై న్యాయవిచారణ జరపాలని పదే.. పదే కోరారు. వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాలన్నీ అసెంబ్లీలో రికార్డు అయి ఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. న్యాయవిచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా, ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారు.. వారి వారికే కక్ష సాధింపులు ఉన్నాయేమో, ఎవరికి తెలుసని డిప్యూటీ సీఎం అన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహానేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తు చేశారు. జ్యూడిషియల్ విచారణకు రామని ఎవరైనా అంటే వారి గురించి న్యాయవ్యవస్థ చూసుకుంటుందని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం కలిగిన వారు అని తెలిపారు. విచారణకు హాజరుకాము, నేను చెప్పిందే వేదం, శాసనం అంటే వారికి న్యాయవ్యవస్థ పై నమ్మకం లేదని భావిస్తున్నట్టు తెలిపారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు మాకు ఎలాంటి సంబంధం ఉండదు ఎలా విచారిస్తారు, ఎవరెవరిని పిలుస్తారు మాకు తెలియదని డిప్యూటీ సీఎం అన్నారు. మోటమర్రి, పెద్దబీరవల్లి, తూటికుంట్ల గ్రామాల్లో ప్రజల పెద్ద ఎత్తున శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని సమస్యలతో కూడిన వినతి పత్రాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాం ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రమౌళి గుప్తా ఎన్ఎస్పి డిఈ తమ్మారపు వెంకటేశ్వరావు, టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, జడ్పిటీసీ సభ్యులు మోదుగు సుధీర్ బాబు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, చిలక వెంకటేశ్వర్లు, ఉమ్మనేని బాబు, ఉమ్మనేని రమేష్, పాసంగులపాటి కోటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరావు, చేబ్రోలు వెంకటేశ్వరావు, చింతల చెర్వు కోటేశ్వరావు, ఆళ్ల మోహన్ రావు, తుల్లూరి లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.







# టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన కమిటీ ఏన్నిక

**-అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్**
**-ప్రధాన కార్యదర్శిగా వనం ,కోశాధికారిగా ఏనుగు**
**-సలహాదారుడిగా కె రాంనారాయణ**

**ఖమ్మం,జూన్ 16 సూర్య బ్యూరో..**
ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల19.20వ తేదిల్లో రెండు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె -ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ఆహ్వాన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు, సామాజీకవేత్త కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా టియుడ బ్ల్యుజె ఐజెయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు, సలహా దారుడిగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంన ారాయణలతోపాటు జిల్లాకు చెందిన టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా,రాష్ట్ర నాయకులు,ప్రముఖ జర్నలిస్టులు,ట్రేడ్ యూనియన్ నేతలు మొత్తం 150మందితో ఈ కమిటిని ఎన్నుకున్నారు ఈ కమిటీలో టియుడబ్ల్యుజె జిల్లా నాయకులు కే రవింద్ర శేషు,నర్వనేని వెంకట్రావ్, మాటేటి వేణుగోపాల్, నల్లజాల వెంకట్రావ్,సామినేని మురారీ, మైసపాపారావు, ఖదీర్,ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు,మామిడాల భూపాల్, గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,మైనోద్దిన్, నామపురు షోత్తం,శివానంద, జనార్దనాచారి, కె.వి,చెరుకుపల్లి శ్రీనివాస్,ఏలూరి వేణుగోపాల్ రావు,కళ్యాణ్,అలస్యం అప్పా రావు,జకీర్, కమటం శ్రీని వాస్ ,జిల్లా ,నగర కమిటి సభ్యులు ,ఎలక్ట్రానిక్ మీడి యా, వీడియోజర్నలిస్ట్ యూ నియన్ ,ఫోటోగ్రాఫర్ అసోసి యేషన్ నేతలు,పలు ట్రేడ్ యూనియన్ నేతలు ఉన్నా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర మహాసభలకు రెండు పర్యాయాలు అతిధ్యం ఇచ్చిన ఖమ్మ జిల్లా, తెలంగాణ ఏర్పాటు తరువాత తొలిసారిగా రాష్ట్ర మూడవ మహాసభకు మరోసారిఅతిధ్యం ఇవ్వబోతుంది.రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుతోపాటు మీడియా అకాడమి చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి,ఎంపిలు రేణుకచౌదరి, రామసహాయం రఘురాంరెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,డాక్టర్ పార్థసారధి రెడ్డి,మాజీ ఎంపి నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీతాతామధు, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు,నగర మేయర్ పునుకొల్లు నిరజ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి ,ఐజెయు నాయకులు బల్వీందర్ సింగ్ జమ్ము, ఎస్ ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్, ఎం ఏ మాజీద్, వై నరేందర్ రెడ్డి, డి సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, అలపాటి సురేశ్ కుమార్, నగునూరి శేఖర్,కె విరాహత్ అలీ నాయకులు పాల్గొంటారు.

**8 సబ్ కమిటీల ఏర్పాటు**


అధ్యక్షులు
డాక్టర్ కూరపాటి ప్రదీప్


ప్రధాన కార్యదర్శి వనం
వెంకటేశ్వర్లు


కోశాధికారి ఏనుగు
వెంకటేశ్వరరావు


సలహాదారులు
టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర
ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ.

రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం పలువురు సీనియర్ జర్నలిస్టులతో 8 కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా టియుడబ్ల్యుజె (ఐజెయు) అధ్యక్ష ,కార్యదర్శులు వనం వెంకటేశ్వర్ల,ఏనుగు వెంకటేశ్వర్ రావు తెలిపారు.వాటి వివరాలు ఇలా ఉన్నాయి.ఫూడ్ కమిటీ కన్వీనర్ గా సామినేని మురారీ,వసతుల కమిటీ కన్వీనర్ గా మాటేటి వేణుగోపాల్,ప్రోటోకాల్ కమిటి కన్వీనర్ గా నర్వనేని వెంకట్రావ్,ఫైనాన్షియల్ కమిటి కన్వీనర్గా ఏనుగు వెంకటేశ్వర్ రావు, కో కన్వీనర్లుగా వనం వెంకటే శ్వర్లు, మాటేటి వేణుగోపాల్,ఖదిర్ ప్రచార కమిటి కన్వీనర్ గా మైసపా పారావు,మెమోంటోస్ ఆండ్ గిఫ్ట్ కమిటి కన్వీనర్ గా నల్లజాల వెంకట్రావ్,మీడియా కమిటి కన్వీనర్ గా మోహినోద్దిన్ ,కో కన్వీనర్ గా నామ పురుషోత్తం,రవాణ కమిటి కన్వీనర్గా చెరుకుపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు.ప్రతి కమిటీలో అయిదుగురు నుంచి 8మంది సభ్యులు ఉన్నారు.ఆయా కమిటీలు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు క్రషి చేస్తున్నాయి.జిల్లాకు విచ్చేసే ప్రతినిధులకు ఏలాంటి లోటుపాట్లు చక్కని అతిధ్యం ఇచ్చేందుకు కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయి.

## విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

**-విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి,మధిర సబ్ డివిజన్ ఏ.డి.ఈ ఎం.అనురాధ**



మధిర, సూర్య మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం.అనురాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ సంబంధిత ఏ విధమైన సమస్యలైనను ప్రజావాణి కార్యక్రమం ద్వారా విన్నవించుకొని పరిష్కరించుకోవచ్చని ఆమె తెలియజేశారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మధిర సబ్ డివిజన్ పరిధిలోని మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు ఏ.ఈ కార్యాలయాలతో పాటు మధిర సబ్ డివిజన్ కార్యాలయము మరియు మధిర ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయం నందు కూడా వినియోగదారులు తమ వినతి పత్రంలను అంద చేయవచ్చునని తెలిపారు

## తండ్రి రుణము తీర్చుకున్న తనయి

**-ఫాదర్స్' డే 'నాడు తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న కూతురు**



మధిర, సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో దనిశెట్టి అప్పారావు అనారోగ్య కారణంగా మరణించడంతో తన ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురు అయిన రాజేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్నది. ఈ సంఘటన ఫాదర్స్ డే నాడు జరగటం విశేషం కావడంతో రాజేశ్వరిని ప్రజలు అభినందించారు. కొడుకులు చేయవలసిన తలకొరివి కార్యక్రమాన్ని కూతురు చేయటం అభినందనీయమని ప్రజలు చర్చించు కుంటున్నారు.

## రామిశెట్టి సరోజినికి నివాళ్ళులర్పించిన మంత్రి తుమ్మల ,ఎం.ఎల్.ఏ డా.మట్టా



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు సతీమణి ,సీనియర్ పాత్రికేయులు రామిశెట్టి లక్ష్మణరావు మాతృమూర్తి రామిశెట్టి సరోజినీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు ఆదివారం రామిశెట్టి నివాసానికి వెళ్ళి సరోజిని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. తుమ్మల వెంట వార్డు కౌన్సిలర్లు నాగలక్ష్మి,పద్మజ్యోతి,కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు, గాదె చెన్నారావు,కుమారి,ప్రసాద్,టోపి శ్రీను,వినుకొండ కృష్ణ తదితరులున్నారు.

## వీధి వ్యాపారులకు గొడుగు పంపిణీ




వైరా.సూర్యరూరల్:- లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ గుర్తించిన ఎని మిది సేవా కార్యక్రమాలు చేయటంలో భాగంగా మానవతా దృక్పథంతో రోడ్డు ప్రక్కన తోపుడు బండ్ల మీద పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి సాగించేవారికి చేదోడు వాదోడుగా ఎండల నుండి కాపాడుకునేందుకు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును పంపిణీ చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, రిషి వర్మ తదితరులు పాల్గొని నారు.

## టూవీలర్ డ్రైవ్ చేస్తున్న మైనర్‌లను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు

**-మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు, -ఏసీపీ శ్రీనివాసులు**







ఖమ్మం, సూర్య బ్యూరో.. మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్ అని పెర్కొన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ఈరోజు చేపట్టిన వాహనాల తనిఖీలో 50 మంది మైనర్ డ్రైవర్లను పట్టుకున్నట్లు ఏసీపీ తెలిపారు. వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. గతంలో కూడా మైనర్ డ్రైవింగ్ చేస్తే పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టి ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వ కూడదని ట్రాఫిక్ ఏసీపీ విజ్ఞప్తి చేశారు. వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వల్ల తెలిసీ తెలియని డ్రైవింగ్ చేస్తున్నారన్నారని, దీంతో ప్రమాదాల గురవుతున్నారని తెలిపారు. తరచూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను, వాహనాల యజమానులను సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ రావు, ఎస్సై , ఆర్ఎస్సై సాగర్ పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ 2 వ చాటర్ నైట్ మరియు 3 వ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం





వైరా.సూర్యమేజర్ న్యూస్:: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యం లో 2 వ చాటర్ నైట్ నందు ఇండక్షన్ ఆఫీసర్ లయన్ కె. వి.ప్రసాద్ న్యూ నెంబర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంవత్సరం సర్వీస్ కార్యక్రమాలు చేసినందుకుగాను క్లబ్ డిస్టిక్ లో మొదటి స్థానంలో ఉం దని తెలియజేశారు ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గ్రేట్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఉపాధ్యక్షులు గంగవరపు కిషన్ రాయి సెక్రటరీ జాల పుల్లారావు ని ట్రెజరర్ ఉయ్యూరు రామకృష్ణలను ప్రమాణస్వీకారం చేయించారు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులుతోటకూర శ్రీకాంత్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ సేవా కార్యక్రమాలు తన శక్తివంతల కృషి చేసి క్లబ్ ను ముందు అంజలో ఉంచుతాను అనితెలియజేశారు. డిస్టిక్ గవర్నర్ లయన్ సిహెచ్ వి. శివప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం 175సేవా కార్యక్రమాలు చేసిన ఉండ్రు వరలక్ష్మి ని అభినందించారు మరియు నూతన కార్యవర్గ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గాట్ అంబాసిడర్స్ లయన్ మోత్కూరు మురళీధర్ రావు డాక్టర్ రాఘవరెడ్డి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు.దశరద్. మురళీధర్ రెడ్డి రీజియాన్ చైర్మన్ లగడపాటి ప్రభాకరరావు డి.పి.సి రావు కొమ్మినేని భారతి శివప్రసాద్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ దివ్య వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు రీజియన్ సెక్రెటరీ ఏడు నూతల బుచ్చి రామారావు రీజియన్ మహిళా కో ఆర్డినేటర్ మాదినేని సునీత. వనమా విశ్వేశ్వరరావు శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మాదినేని దుర్గా ప్రసాద్ చింతోజు నాగేశ్వరావు చింతలపూడి వెంకటేశ్వర్రావు. హనుమాయమ్మ రాయపూడి వెంకటేష్ మిట్టపల్లి నాగి సూర్యదేవర శ్రీధర్ శ్రీనివాసరావు. న్యూ లిటిల్ ఫ్లవర్స్ కరస్పాండెంట్ పోతినేని భూమేష్.మరియు క్లబ్ సభ్యులు తదితర క్లబ్ సభ్యులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## మధిరలో రెండు వేరు వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు





మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిరలో రెండు వేరువేరు చోట్ల ఆదివారం రోడ్డు ప్రమాదాలు జరిగాయి. రాయపట్నం వైన్ షాప్ ఎదురుగా రెండు మోటార్ సైకిల్లు ఢీకొనగా అదే గ్రామానికి చెందిన బలవంతపు సందీప్ కు వేరొక మోటార్ సైకిల్ పై వస్తున్న కలకోట గ్రామానికి చెందిన మహమ్మద్ వలి కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో హుటాహుటిన ఇద్దరిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మధిర ఇంటర్మీడియట్ కాలేజ్ ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో సిరిపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవరు కనక పూడి జోజి మృతిచెందగా కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్కు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనలు జరగగానే 108 సిబ్బంది కంటే ముందుగా ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడాని స్థానికులు రామకృష్ణను అభినందించారు.

# క్రమం తప్పని వైద్య సేవలు చారిత్రాత్మకం:-

**-వైరా పట్టణ ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య**

**-విద్య వైద్య రంగాల్లో సమూల మార్పులు అవసరం:- బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు**





వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-
బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో 108 నెలల నుంచి క్రమం తప్పని వైద్య సేవలు అందించడం చారిత్రాత్మకమైన కృషి అని వైరా ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య అన్నారు, ప్రతి నెల మూడవ ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం గత 108 నెలల నుంచి క్రమం తప్పకుండా నిరంతరం గా నిర్వహించడం జరుగుతుంది, ఆదివారం ఖమ్మం ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలు మర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైరా ప్రముఖులు చింతనిప్పు (నాగార్జున) వెంకటయ్య, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురి అవుతున్నారు అని క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మార్చుకోవాలి అని సూచించారు, డాక్టర్లు బృందం క్రమం తప్పకుండా వైద్య శిబిరం కు హాజరు కావడం వల్ల బోడేపూడి వైద్య శిబిరం లో రెండు రాష్ట్రాల నుంచి ప్రజలు సేవలు పొందటం జరుగుతుంది అని అన్నారు, విద్య వైద్య రంగాల్లో సమూల మార్పులు రావాలి అని అన్నారు, వైద్యం భరించలేని ఖరీదు కావడం తో ప్రజలు సకాలంలో వైద్యం పొందలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాపినేని రమేష్ ,సుంకర సుధాకర్,తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజినీ,గుడిమెట్ల మోహన్ రావు,అనుమోలు రామారావు, పాసంగులపాటి చలపతిరావు ,కంభంపాటి.సత్యనారాయణ,అయిలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

---

# చిన్నారులకు అన్ని విధాల సహాయ సాకారాలు అందిస్తాం

**- ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్.వి.రమణమూర్తి**

**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు మందులు పంపిణీ**





**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్):**
తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు మొదటి నుండి పోలీసులు అండగా నిలుస్తూ వస్తున్నారని, వారికి తమ శాఖ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్.వి.రమణమూర్తి అన్నారు. ఆదివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద రక్తదాతలు, రక్తదాన శిబిరాలు నిర్వహించే వారిని సన్మానించి, చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఏసీపీ రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాతలను సత్కరించి, చిన్నారులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా తలసేమియా చిన్నారులకు గతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, భవిష్యత్‌లో కూడా వారికి రక్తం కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం నగరంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు తాము కృషి చేస్తామని అన్నారు. రక్తదానం చేస్తున్న దాతలను అభినందించారు. చిన్నారుల ప్రాణాలు కాపాడడంలో దాతల సాయం లెక్కకట్టలేనిదని అన్నారు. వందలాది మంచి చిన్నారులకు రక్తం, మందులు కొరత లేకుండా అందిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవలను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టాటా) ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కన్నారపు ప్రసాద్ ఈ నెల చిన్నారుల మందుల కోసం అసోసియేషన్ తరుపున సంకల్ప సంస్థకు రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ కాలంలో తలసేమియా చిన్నారుల సంరక్షణ కోసం సంకల్ప సంస్థకు మద్దతు నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు బోస్ యాదవ్, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు జె.అంజని, జి.సతీష్, జి.నాగరాజు, తదితరులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణ మూర్తి, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.రవిచందర్, పి.అనిత, పి.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీపీ బీరవల్లి రఘు

**- క్షతగాత్రుని హాస్పిటల్ చేర్పించి దగ్గరుండి వైద్యం చేయిస్తున్న ఎంపీపీ**



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జూన్16):**
కల్లూరు శాంతినగర్ చెందిన మంద చిన్నకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయ పడగా ప్రమాద స్థలంలో ఉన్న కల్లూరు ఎంపీపీ బీరవెల్లి రఘు మానవతా దృక్పథం తో స్పందించి 108 కాల్ చేసి దగ్గర్లో ఉన్న ప్రజా వైద్యశాలకు తరలించి దగ్గరుండి వైద్యం చేయించారు.క్షతగాత్రుని వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు .మానవతా దృక్పథంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించడం గొప్ప విషయం అని స్థానిక ప్రజలు ఎంపీపీని అభినందించారు. ఇలాంటి ప్రజా ప్రతినిధులులే నాయకులు ప్రజలకు కావాలని మండల ప్రజలు ఉంటున్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ బీరవెల్లి రఘు

**-త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ...**

**-అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి...**



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జూన్16):**
ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ సందర్భంగా కల్లూరు ఎంపీపీ బీరవెల్లి రఘు ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు . త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు.త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అన్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఆపద్బాంధవుడు లక్కినేని రమేష్

**-ప్రజా సేవే తన లక్ష్యం**





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 16 :**
పట్టణంలో డబుల్ బెడ్ రూంలో నివాసము ఉంటున్న స్థానిక అంబేత్కర్ నగర్ కు చెందిన మేకల వీరాస్వామి ట్రాక్టర్ నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా, అతనికి రోడ్డు ప్రమాదానికి గురై ఏమి చేయాలో అర్థం కాక దిక్కు తోచని స్థితిలో ఉన్న విషయాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రధాన అనుచరులు, లక్కినేని రమేష్ తెలుకొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహాయంతో మేకల నివాసానికి వెళ్లి రమేష్ వారి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి పలువురు మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా మండల పరిధి కప్పల బంధం గ్రామానికి చెందిన, జాస్తి వెంకటేశ్వరరావు ఇటీవల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి నివాస గృహానికి వెళ్లి అతనిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దామాల రాజు, ఉబ్బన శ్రీను ఉబ్బన ఏసు తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో ఆ ప్రాంత వాసులు

**-ప్రమాదకరంగా విధ్యుత్ తీగలు....**

**-పట్టించుకొని అధికారులు...**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
విద్యుత్ తీగలు చేతికి కందేంత ఎత్తులో వేలాడుతుండడంతో ఆ వీధిలోని నివాసస్థులు క్షణక్షణం భయపడుతున్నారు.పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలోలో గణేష్ బేకరీ షాప్ రోడ్డులో గత కొద్ది నెలలుగా గాలి దుమరానికి స్థంబాలు ఓ పక్కకు ఒరిగి పోవటంతో విధ్యుత్ తీగలు కిందకు వ్రేలాడుతున్నాయి. ఐదు అడుగుల ఎత్తులోనే విధ్యుత్ తీగలు వేలాడుతుండడంతో స్థానికులు ఎప్పుడూ ఏమి జరుగుతుందో ఎలాంటి ప్రాణ నష్టం జరుగుతుందో ఆందోళన చెందుతున్నారు. చిన్న పాటి గాలి వచ్చినప్పుడు తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అవుతుండటంతో నిప్పులు చెలరేగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ళలో ఫిజులు కొట్టేయ్యటంతో టివి, ఫ్రిజ్ లు ఎసి లు షార్ట్ సర్క్యూట్ కు గురై అవ్వటంతో ఆ ప్రాంత వాసులు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు విద్యుత్ శాఖ అధికారులకు మోర పెట్టుకున్న వెలాడుతున్న విధ్యుత్ తీగలు సరి చెయ్యకపోవటంతో మరోపక్క వీధిలైట్లు కూడా వెలగకపోవటంతో ఆ ప్రాంతంలో అంధకారం నెలకుంది. అసలే వర్షకాలం రాత్రి సమయంలో చీకటిలో బయటికి రావలంటే బయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు చర్యలు తీసుకొని వెలాడుతున్న విధ్యుత్ తీగలు సరి చేసి నిర్లక్ష్యంగా వ్యహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కొరుతున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్







ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఎ. గౌస్, ఆర్డీఓలు జి. గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్





సూర్య ప్రతినిధి ఖమ్మం

ఆదివారం ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ సందర్భంగా మంత్రి నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు.

# దాసరి కుటుంబం ఎందరికో ఆదర్శం

**- గ్రామాభివృద్ధిలో వారి సేవలు మరువలేనివి, - పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవటం కొందరికి సాధ్యం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖామత్యులు తుమ్మల,ఎం.ఎల్.ఏ డా.మట్టా**







సూర్య, బ్యూరో/ సత్తుపల్లి మేజర్ న్యూస్.. దాసరి కుటుంబం ఎందరికో ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ శాఖామత్యులు తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో వైస్ ఎం.పి.పి , గ్రామ పెద్దలు దాసరి చిట్టినాయన, కుమారుడు దాసరి మధు మోహన్ రెడ్డి సౌజన్యం తో మెయిన్ రోడ్ పై నిర్మించిన బస్ షెల్టర్, పోస్ట్ ఆఫీస్ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎం.ఎల్.ఏ డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించి, సర్దార్ పాపన్న గౌడ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ గంగారం గ్రామాభివ ృద్ధిలో దాసరి చిట్టి నాయన, మదుమోహన్ రెడ్డిల సేవలు మరువలేనివని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవటం కొందరికే సాధ్యమని ,ఆ కొందరిలో దాసరి కుటుంబం ఉండటం అభినంద్ నీయమన్నారు. ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి మాట్లాడుతూ గంగారంలోని ప్రజలు అదృష్టవంతులని, ప్రభుత్వాలు చేసే అభివృద్ధి కోసం ఎదురు చూడకుండా దాసరి కుటుంబం గ్రామంలోని ప్రజలకు కావాల్సిన పనులు చేయటం సంతోషమని, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,పాఠశాలలో మౌలిక వసతుల కల్పన,గ్రామంలో వీదీలైట్లు ఏర్పాటు నుండి చెరువుల అభివృద్ధి,బతుకమ్మ ఘాట్ ల నిర్మాణం ఇలా ప్రతి పనిని దాసరి కుటుంబం సొంత ఖర్చులతో చేయిస్తుండటం గొప్పవిష యమని కొనియాడారు.రానున్న రోజులలో వారి సేవలు గంగారం గ్రామానికే పరిమితం కాకుండా మారుమూల పల్లెలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మల ముఖ్య అనుచరులు చల్లగుళ్ళ నర్సింహారావు, వినుకొండ కృష్ణ,నాయకులు గాదే చెన్నారావు, కమల్ పాషా,హనుమంతు, ప్రసాద్, శివ వేణు,మట్టా చెన్నారావు, ప్రసాద్, కుమారి,రజియా,గంగారం మాజీ సర్పంచ్ కోటమర్తి రమేష్,కోలగట్ల చెన్నారావు,మాజీ ఉప సర్పంచ్ వెంకట్రావు, ముత్యాల రావు,కావేటి అప్పారావు,కరాటే రమేష్,జవహార్ లాల్,నారాయణ, కుటుంబరావు, పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి..

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్.**



ఖమ్మం, సూర్య బ్యూరో.. బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని ఆదివారం నగరంలోని ఈద్గా ఇతర ప్రాంతాల్లోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థన ప్రాంతాలను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. త్యాగాన్ని ప్రతీకగా ఈద్-అల్ -అదా (బక్రీద్) పండగను ముస్లింలు భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని అన్నారు. ముస్లిం సోదరులు జరుపుకునే రెండవ అతి పెద్ద, ముఖ్యమైన పండుగ అని అన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం జిల్లాలో పండుగ పర్వదినాన శాంతియుత వాతావరణంలో పరస్పరం గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రార్ధనకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు,సిఐలు రమేష్ , మోహన్ బాబు,మత పెద్దలు షేక్ అబ్దుల్ రషీద్ ,షరీఫ్ ,ఇస్మాయిల్ సాబ్, డాక్టర్ అజీజ్ సాబ్,అఫ్జల్ సాబ్, డాక్టర్ నజీర్ సాబ్,మీరా సాబ్, ఫరీద్ ఖాద్రి ,అబ్దుల్ రహ్మాన్, మౌలానా అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు సలామ్





ఖమ్మం , సూర్య బ్యూరో జూన్ 16 : ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్ కు సలామ్. ఎదిగిన కొద్దీ ఒదిగాలనే నిర్వచనానికి స్ఫూర్తిదాయకు డయ్యారు. ఐ ఏ ఎస్ స్థాయి కి చేరుకొని, ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన బాధ్యతలు చేపట్టిన ముజ మ్మిల్ ఖాన్ ఒక చిన్న చర్యతో తన గొప్పతనాన్ని చాటి చెప్పారు. తన తండ్రి ఏ కే ఖాన్ ఐ పి ఎస్ ఆఫీసర్ గా ఎంత పేరుగాంచారు అనేది అందరికీ తెలిసిందే. ఏ కే ఖాన్ పోలీస్ డిపార్ట్ మెంట్ లో అనేక హోదాలలో విధులు నిర్వహిస్తూ... అజాత శత్రువు గా తెలంగాణా రాష్ట్రంలో ఎటువంటి మచ్చలేని ఆఫీసర్‌గా కీర్తి ప్రతిష్టలు అర్జించారు. అలాంటి తండ్రి కి తగిన తనయుడనిపించుకున్నారు. జిల్లా కలెక్టర్ హోదా లో ముజమ్మిల్ ఖాన్ బాధ్యతలు స్వీకరిస్తూ తన చాంబర్లో కుర్చీలో ఆసీనులు అవుతున్న సందర్భం ముందుగా వంగి నేలతల్లిని మొక్కి తన కుర్చీలో కూర్చుని పదవి బాధ్యతలు స్వీకరించారు.. తొలిసారిగా ఇటువంటి దృశ్యాన్ని తిలకించిన ఖమ్మం జిల్లా అధికారులు, ప్రజలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఫిదా అయ్యారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ప్రతీక్ జైన్




## -సన్మానించిన భద్రాచలం ఐటిడిఏ యూనిట్ అధికారులు

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఐటీడీఏ యూనిట్ అధికారులు ,సిబ్బంది ఆదివాసి యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా సేవలందించి వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, శక్తి మేర గిరిజన సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా ,వైద్యం గిరిజన కుటుంబాలకు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ,అటవీక హక్కు పట్టాలు, ట్రైకర్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటారు సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని, అలాగే గోదావరి వరదల సమయంలో వరద ముంపు గురికానున్న ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం లో, ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న పాలకవర్గ సమావేశము, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పగడ్బందీగా నిర్వహించానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్ గా వెళ్లిన గిరిజనుల సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచిపోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయవలసిన పనులు ఇంకా మిగిలి ఉన్నవని తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. తన బాధ్యతలు విధులు సక్రమంగా నిర్వహించడానికి తనకు సహకరించిన యూనిటీ అధికారులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతిక్ జైన్ ను చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడీఎం హెచ్ ఓ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటిడిఓ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “ఉపా “కింద అరుంధతి రాయ్ ప్రాసిక్యూషన్ ను అనుమతించడాన్ని ఖండించండి

## -సాధినేని వెంకటేశ్వరరావు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఉపా కింద ప్రముఖ రచయిత అరుంధతి రాయ్ ని ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. 14 సంవత్సరాల క్రితం నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో కూడిన చర్య మాత్రమేనన్నారు. ఐపీసీ లోని 124 బి,153ఏ, 153బి,504,505,13, ఉపా వంటి తీవ్రమైన సెక్షన్ కింద ప్రాసిక్యూట్ చేయడానికి, అనుమతినివ్వడం ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తే వారిని అణిచివేయాలని, బిజెపి ప్రభుత్వం భావిస్తుందన్నారు. ప్రాసిక్యూషన్కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఏం- ఎల్) న్యూ డెమొక్రసీ కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు . అలాగే ప్రముఖ విద్యావేత్త షేక్ షౌకత్ హుస్సేన్ ను 14 ఏళ్ల నాటి కేసులో ఉపా చట్టం కింద ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇవ్వడాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతికార చర్యగా ,దీన్ని ప్రజలు గుర్తించాలని, పార్టీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజలు,ప్రజాస్వామిక వాదులందరూ పెద్ద ఎత్తున కదిలి ఉద్యమించాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



**– ఈ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) -బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆదివారం మాట్లాడుతూ భారతదేశం శాంతి నిలయం అని, ఇక్కడ అన్ని మతాలు ఒక్కటే ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకుంటు సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు. అందరూ ఐక్యమత్యంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా శాంతియుతంగా మిత్ర భావంతో ప్రేమను పంచుకుంటూ పండుగ జరుపుకోవాలనీ ఆకాంక్షించారు. ఆకతాయి చేష్టలతో సోషల్ మీడియాలో వదంతులను ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తే వారిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించే లేదని హెచ్చరించారు. ఏదైనా ఘటన గురించి ముందస్తు చట్టబద్ధమైన సమాచారం ఇస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని మీ చేతుల్లో తీసుకోవద్దనీ సూచించారు. ఏదైనా సమాచారం ఉంటే డైల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆటో , మోటారు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి. - ఆర్.జనార్ధన్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-ఈనెల 21న ఇల్లందులో నిర్వహించబోయే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటారు వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. ఆదివారం ఇల్లెందులో మోటారు రంగం రాష్ట్రస్థాయి సన్నహాక సమావేశం నిర్వహించారు. సమావేశానికి మోటారు రంగం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా అనేక కేటగిరీలో వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు మోటారు ఆటో రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా మోటారు రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీఏ నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం 2019 మోటార్ వెహికల్ యాక్ట్ ను తెచ్చిందని యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదానికి డ్రైవర్ కారణమని పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది లక్షల జరిమాన విధించడం,తదితర అనేక దుర్మార్గమైన శిక్షలకు మోడీ ప్రభుత్వం కారణమైందని వెంటనే 2019 ఎం వి యాక్ట్ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూలై 21న ఇల్లెందులో జరిగే మోటారు ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలో సంస్థాగత కార్యక్రమాలను చర్చించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగ రాష్ట్ర మహాసభకు అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారస్తులు హార్దిక,ఆర్థిక సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు ఇ.నరేష్, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, నరాటి వెంకటేశ్వర్లు, డి.మోహన్ రావు, ఎడ్ల రవికుమార్, బండి కొమరయ్య, మహంకాళి ఉప్పలయ్య, అల్లి యాకన్న, చందా వెంకన్న, గంగారపు కోటయ్య, డి.నునేశ్వర రావు, రాజు లోద్, పాలెపు రవి, రేసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది మృతికి కొత్తగూడెం బార్ సంతాపం



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – ప్రముఖ సీనియర్ న్యాయవాది నిమ్మల సోమిరెడ్డి అకాల మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆదివారం హైదరాబాదు హాస్పిటల్ లో నిమ్మల సోమిరెడ్డి మరణించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ విప్లవోద్యమం తొలితరం బాటసారి చంద్ర పుల్లారెడ్డి,రాధక్కల అనుచరుడు క్రమశిక్షణకు మారుపేరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం కు చెందినవారు. కొత్తగూడెంలో స్వర్గీయ సానికొమ్ము కాశిరెడ్డి వద్ద జూనియర్గా, అనతికాలంలోని ప్రముఖ న్యాయవాదిగా పేరొందిన నిమ్మల సోమి రెడ్డి మరణం న్యాయవాదులకు తీరనిలోటన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రిన్సిపల్ జిల్లా కోర్టులో న్యాయమూర్తులు న్యాయవాదుల సమక్షంలో ఫుల్ కోర్టు రిఫరెన్స్ ఉంటుందని అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో అత్యవసర సర్వసభ్య సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎస్. ఆర్.రవిచంద్ర, లైబ్రరీ సెక్రెటరీ సాధిక్ పాషా, మహిళా రిప్రజెంటేటివ్ ఎన్. ప్రతిభ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, రావి విజయ్ కుమార్, సీనియర్ న్యాయ వాదులు ఎమ్.ఏ.రజాక్, కే పుల్లయ్య, ఎస్వి రామారావు, ఎస్ రమణారెడ్డి, పొనుగోటి కిషన్ రావు, కిలారు పురుషోత్తం, సింగ్ ఉపేందర్, పి. నాగేశ్వరావు,తదితరులు సంతాపం తెలిపారు.

# ఫామ్ ఆయిల్ క్షేత్రాలను సందర్శించిన ఆంధ్ర రైతులు





**– పంటపై అవగాహన కల్పించిన అంకత ఉమామహేశ్వరరావు..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా మదగసిరి మండల రైతులు, ఉద్యాన శాఖ లియా ఆగ్రో ఇండిస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఆదివారం మండలపరిధిలోని మల్కారం గ్రామ శివారులో ఉన్న పామాయిల్ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పామాయిల్ పంట సాగుపై రైతులకు పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమా మహేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈ క్రమంలోనే పామ్ ఆయిల్ పంట కు సంబంధించిన మెళుకువలను రైతులకు తెలిపారు. పంట సాగు చేసే విధానాన్ని, పంటకు సంబంధించిన సమస్యల పరిష్కారాన్ని రైతులకు తెలియజేశారు ఈ దిశలోనే అనంతపురం జిల్లాకు చెందిన సుమారు 40 మంది రైతులు పామాయిల్ పంట సాగుపై అవగాహన కల్పించిన సీనియర్ పామాయిల్ రైతు అంకత ఉమామహేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా లో కూడా పామాయిల్ పంటలు సాగు ను మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లియా ఇండస్ట్రీస్ బాద్యులు సందీప్ రెడ్డి, మల్కారం గ్రామ సీనియర్ పామాయిల్ రైతులు నల్లపు నాగేంద్ర రావు, వనపర్తి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18వ తేదీన ఇసుక వేలం పాట

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – కిన్నెరసాని నుంచి అక్రమంగా బయటకు తీసిన ఇసుకను ఈనెల 18వ తేదీన తాసిల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించబడునని తాసిల్దార్ ఇమ్మానుయేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముత్తాపురం సమీపంలో ఇటీవల కాలంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇసుకను అక్రమ రవాణా కోసం నిలువ ఉంచారనే సమాచారంతో ఆర్ఐ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇసుక మొత్తం 150 ట్రిప్పులు (450 క్యూబిక్ మీటర్లు) ఉందని ఒక్కో మీటర్ కు 720 చొప్పున రూ 3 లక్షల 24 వేల విలువ కలిగి ఉంటుందని వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా రూ 5 వేలు చెల్లించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని జగ్గారం లో నెట్టం వెంకటేశ్వరరావు, కుమారి, దంపతుల మనవరాలు వేదశ్రీ చౌదరి పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని మండల ఎంపీపీ ముత్తినేని సుజాత ఆశీర్వదించారు.

# ప్రొఫెషనరీ టెస్ట్‌లో ఆరు టైర్ల లాంగ్ చాసిస్ లారీ ఏర్పాటు చేయాలి

**–జీఎం ను కోరిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రొఫెషనరీ టెస్ట్‌లో ఆరు టైర్ల లాంగ్ చాసిస్ లారీ ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కోరారు.సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఇంటర్నల్ ఉద్యోగులకు సింగరేణిలో ఈ పీ ఆపరేటర్ వేకెన్సీ ఉండడంతో యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం అయినది. కొత్తగూడెం ఏరియా లోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో సింగరేణి సంస్థ ద్వారా ఉద్యోగుల ట్రైనింగ్ కొరకు (లారీ) ప్రైవేట్ వెహికల్ ఏర్పాటు చేసి ఒక్కరోజు ఉంచి మరుసటి రోజు తీసేయడం జరిగిందని, ఇంత పెద్ద సింగరేణి సంస్థలో అత్యధిక ఉత్పత్తి సాధించే కొత్తగూడా ఏరియాలోయాజమాన్యం ఒక లారీ ఏర్పాటు చేయలేకపోవడం చాలా బాధాకరమన్నారు. వారు సొంత డబ్బులు పెట్టుకొని లారీ ఏర్పాటు చేసుకొని ట్రైనింగ్ చేసుకోవడం జరుగుచున్నది. ట్రైనింగ్ తీసుకుంటున్న ఉద్యోగులు ఈ విషయాన్ని ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో గత సంవత్సరం ఈ సంవత్సరం కూడా సింగరేణి సంస్థ ద్వారా అదే సిక్స్ టైర్స్ లాంగ్ చాసిస్ లారీని 18,19 రోజున ఎగ్జామ్ కోసం ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర సాలెం రాజు దృష్టికి తీసుకెళ్తానని తెలపడం జరిగింది.



# సింగరేణి కార్మికుడి ఔదార్యం

**–తండ్రి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు అందజేత**

**–సింగరేణి ఉద్యోగి జయరాజు వారి కుటుంబ సభ్యులు వృద్ధులకు పండ్లు పంపిణీ**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగం ఉద్యోగి బండారి జయరాజు (జమేదార్) తన తండ్రి వీరాస్వామి జ్ఞాపకార్థం ఆదివారం సాయంత్రం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50 కిలోల బియ్యాన్ని నిత్యవసర వస్తువులను వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్( ఐఎన్ టియుసి) మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త సిల్వేరు గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ తమ ఇంట్లో ఏ శుభ కార్యమైనా ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అనాథ విద్యార్థి విద్యార్థులకు ఎంతగానో ఆదుకుంటున్న జయరాజు ని వారి కుటుంబ సభ్యులను ఆయన ఎంతగానో ప్రశంసించారు. 30 మందికి పైగా వృద్ధులను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటున్న వృద్ధాశ్రమం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, వారి కుటుంబ సభ్యులు జ్యోతి, తనూజ ,మైతిలి, సింగరేణి సేవా సమితి యస్ డి నాసర్ పాషా, భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండి అమీనుద్దీన్, సిహెచ్ వెంకటేశ్వర్లరావు, ఈ అశోక్ కుమార్ , వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎస్.కె మె హారాజ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పంపును ఏర్పాటుచేసిన కౌన్సిలర్ రాజకుమారి

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – ఎమ్మెల్యే కుణంనేని సాంబశివరావు ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ల చొరువతో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం లో ప్రజల సౌకర్యార్థం ఎండాకాలం దృష్ట్యా కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో మంచి నీటి పంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎన్నో కాలం నుండి మంచినీటికి ఇబ్బంది పడుతున్న గొల్లగూడెం ప్రజలకు రూ 2లక్షలతో కొత్తబోర్ వేయించి మంచినీటి పంపులను కూడా ఏర్పాటు చేసినందుకు గొల్లగూడెం ప్రజలందరూ కూడా ఎమ్మెల్యే , వార్డ్ కౌన్సిలర్ రాజకుమారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బత్తుల బాబు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలను వేధించే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- న్యాయవ్యవస్థలోని లోపాలను సవరించాలి**

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఆడపిల్లలను వేధించే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని రైస్ మిల్లులో గురువారం అర్ధరాత్రి బాలిక పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుని వెంటనే శిక్షించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న డిమాండ్ చేశారు. నిందితులకు మరొకసారి ఇలాంటి అరాచకాలు చేయాలంటే వణుకు పుట్టే విధంగా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. బీహార్‌కి చెందిన వినోద్ అనే నిందితుడు నేరానికి ముందు బాలికను వెళ తున్న దృశ్యం సిసిటివి కెమెరాలకు చిక్కిందని, బాధితురాలు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన కూలీ దంపతుల కుమార్తె అని సమాచారం. సోదాల అనంతరం సుల్తానాబాద్ లో పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నరని తెలిపారు. ఈ సంఘటన పై మహిళా కాంగ్రెస్ తరపున అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని సత్వర న్యాయం బాలిక కుటుంబానికి చేయాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిలు పొదిలి జ్యోతి, పందాల సరిత, బోడదివ్య, మహిళా కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ సున్నం లక్ష్మి, మహిళా కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షురాలు కృష్ణవేణి, పద్మశ్రీ, నాగోలు శ్రీలక్ష్మి, శారద, సావిత్రి,విజయలక్ష్మి, సుశీల, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం



**-విద్యుత్ శాఖ ఏఈ కావ్య**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- నేడు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా విద్యుత్ శాఖ ఏఈ కావ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమె ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో మాట్లాడారు. నార్త్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ. బయ్యారం విద్యుత్ ఉప కేంద్రం సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏమ్మెనా విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని కోరారు.

# త్రాగునీటి బోరు మోటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని నాచారం గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ త్రాగు నీటికి సంబందించిన బోరు, మోటర్ ను మంజూరు చేసి ఆదివారం ప్రారంభించారు. గతంలో గ్రామ ప్రజలు త్రాగు నీటి కొరతతో మోటర్ లు మొరాయించడంతో ప్రజాలు ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి మోటారు, బోరు మంజూరు చేశారు. మంచినీటి సమస్యను పరిష్కారం చేసిన యం ఎల్ ఏ జారే ఆదినారాయణ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు ఎంపీటీసీ గూడపాటి వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు జల్లిపల్లి కిషోర్, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు మెచ్చా.నాగేశ్వర రావు జన్మదిన వేడుకలను ఛార్‌ధమ్ యాత్రలో ఉన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో దేవభూమి ఉత్తరాఖండ్ రాష్ట్రం శ్రీనగర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసిన ఎంపిపి పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనగర్ లోని అనాథలకు వృద్ధులకు బోజనాలను ఏర్పాటు చేశారు. అలాగే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని చేసి తాగునీరు,రహదారులు సీసీ రోడ్లు మన అశ్వారావుపేట నియోజక వర్గన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిన మాజీ శాసన సభ్యులు మెచ్చా.నాగేశ్వర రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బోగవల్లి రాంబాబు. రాళ్ల బండ జగదీశ్వర్ రాజు, గోపాలకృష్ణ, సీమకుర్తి శివప్రసాద్, అలాగే దమ్మపేట వాస్తవ్యులు పసుమర్తి విజయకృష్ణ, పసుమర్తి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీ కార్మికులకు అండగా ఉంటా



**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు మరియు అశ్వరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జారె ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కి అందించారు. ప్రధానంగా అశ్వారావుపేట మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించాలని, గత ప్రభు త్వం కార్మికులకు పెంచి ఇచ్చిన వెయ్యి రూపాయలను ప్రతి ఒక్కరికి అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామపంచాయతీ లలో మూడు సంవత్సరా లు పనిచేసిన కార్మికుల్ని సిపిఆర్ లిస్టులో పేరు నమోదు చేయాలని, కార్మికులకు సబ్బులు, గ్లౌజులు, బూట్లు, ఇతర వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేయాలని కోరారు. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి అందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబం ధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి తో మాట్లాడి మీ సమస్యల పరిష్కా రానికి తప్పకుండా కృషి చేస్తానని గ్రామపంచాయతీ కార్మికులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షుడు కార్యదర్శులు యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నరసింహారావు, జొన్న మాల శ్రీకాంత్, బాణాల వరలక్ష్మి, అల్లాడి రూపమ్మ, అల్లాడి దీనమ్మ, ముళ్ళగిరి దుర్గ, బద్దే లక్ష్మి, తోర్లపాటి రాణి, నూనె తిరుపతమ్మ, అల్లాడి కుమారి తదితరులు పాల్గొన్నారు.